నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామక్రిష్ణ | సంపుటి: 3 | సంచిక: 186 | మంగళవారం, 29 అక్టోబర్, 2024 | పేజీలు - 8 | వెల : 3/-




## పెండింగ్ వేతనాలు ఇవ్వాలని కలెక్టరేట్ ముందు ధర్నా.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ లోనిది టీ మాణిక్యం. సంగారెడ్డి జిల్లాలో ఈఎస్ఐ లో పని చేసే కాంట్రాక్ట్ అవుట్ స్టోర్ సింగ్ ఉద్యోగులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ముందు సోమవారం ధర్నా నిర్వహించారు. జిల్లా కార్యదర్శి సాయిలు మాట్లాడుతూ మూడు నెలలకు పైగా వేతనాలు ఇవ్వకపోవడంతో కాంట్రాక్ట్ కార్మికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.

గవర్నమెంట్ ఉద్యోగస్తులకు ఎప్పటికప్పుడు నెలనెలా జీతాలు వస్తూనే ఉంటాయి కానీ ఇంకా తక్కువ పడ్డాయని ధర్నాలు చేస్తుంటారు మొత్తమే జీతాలు లేని వారు పరిస్థితి ఏంటని సాయిలు ఎద్దుల చేశారు. వీరికి సంబంధించిన మూడు నెలలకు పైగా వేతనాలు ఇవ్వకపోవడంతో కార్మికులు కలెక్టర్ వద్దకు వచ్చి ధర్నా చేపట్టడం వారు కూడా స్పందించకపోవడం వెంటనే వేతనాలు చెల్లించే విధంగా చేయాలని ఆయన కోరారు. కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఈఎస్ఐ లో అందరికీ పని చేసే వారికి మూడు నెలలకు పైగా ఉన్న వేతనాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రోజు కూలికి వెళ్లి పని చేసుకుని వారి కంటే వీరు ఉద్యోగం చేసి ఏం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు అలాంటప్పుడు రోజు పనికి వెళ్లి నిత్యం పనిచేసుకొని ఏ రోజు జీవితం వారికి ఆ బతుకుతున్నారని ఆయన తెలిపారు. కార్మికులకు వేతనాలు ఇవ్వని ఎడల ఆందోళన వేగవంతం చేస్తామని ఆయన డిమాండ్ చేశారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం. సంగారెడ్డి లోని జిల్లా క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సోమవారం పంపిణీ చేశారు ఎమ్మెల్యే మొత్తం 110 మందికి 30.39 లక్షల రూపాయల చెక్కులను అందించినట్లు తెలిపారు. గవర్నమెంట్ ఉన్న లేకున్నా టిఆర్ఎస్ గవర్నమెంట్ లోనే రైతులు బాగుపడ్డారని ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలో పది నెలలైనా గాని నాలుగు పనులు కూడా చేయలేదని ఆయన విమర్శించారు. 6 గ్యారంటీలు అని చెప్పి రెండు గ్యారంటీలు కూడా సరిగ్గా చేయని కాంగ్రెస్ గవర్నమెంట్ కు వచ్చే ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెబుతారని ఆయన తెలిపారు. లేని పోనీ అప్పనిందలకు కాలం గడుపుతూ ముసి నది అని హైడ్రా అని చెరువులు అని కుంటలు అని ప్రజలను రైతులను మభ్యపెట్టే విధానంలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆయన తెలిపారు. ఇలాంటివన్నీ మానుకొని రైతులకు చేయవలసిన పనులు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## సంగారెడ్డి టీచర్లపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం. సంగారెడ్డి జిల్లాలో డిప్యూటేషన్లను కొనసాగించాలని కోరుతూ సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ను కలిసిన ఉపాధ్యాయులపై కలెక్టర్ వల్లూరు క్రాంతి అగ్రహం వ్యక్తం చేశారు. ఎందుకనగా డిప్యూటేషన్లను కొనసాగించాలని సోమవారం కలెక్టరేట్కు ఉపాధ్యాయులు వచ్చారు చాలామంది ఉపాధ్యాయులు రావడంతో వీరందరూ ఎందుకు వచ్చారని ఆమె ప్రశ్నించారు. కలెక్టరేట్కు వచ్చిన ఉపాధ్యాయులు వినతి పత్రం కలెక్టర్ గారికి సమర్పించే సమయంలో మీరు సెలవు పెట్టి వచ్చారా అని కలెక్టర్ టీచర్లను అడిగినది. టీచర్లు సమాధానం సెలవు పెట్టలేదని సమాధానం చెప్పడంతో తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలలో ఉపాధ్యాయ లు చేయవలసిన పనులు సెలవులు పెట్టకుండా ఇష్టం వచ్చినట్టు జిల్లాలకు తిరిగి పనులు చేసుకోవడం ఏమిటని ఆమె నిలదీశారు. టీచర్లకు సమాధానం దొరకక బిక్క ముఖం వేసుకొని కలెక్టర్ గారికి సారీ చెప్పి పాఠశాలలో విధుల్లో వెంటనే పాల్గొనాలని అన్నారు. ఉపాధ్యాయులు ఉపాధ్యాయ సంఘాల అధికారులు కూడా ఎప్పుడు సంగారెడ్డి కలెక్టర్ ఆఫీస్ కు వచ్చిన సెలవు పెట్టి రావాలని ఆమె గట్టిగా బోధించారు.

## ఆర్డీవో గా రవీందర్ రెడ్డి బాధ్యతలు.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం. సంగారెడ్డి జిల్లా ఆర్డిఓ గా రవీందర్ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రత్యేక అధికారిగా ఉన్న రవీందర్ రెడ్డిని సంగారెడ్డి ఆర్డీవో గా బదిలీ చేశారు. నూతన ఆర్డిఓను కార్యాలయం ఉద్యోగుల ఘనంగా సన్మానించారు. రవీందర్ రెడ్డి మాట్లాడుతూ సంగారెడ్డి డివిజన్లో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. నా పైన ఉన్నటువంటి అధికారులు ఏ పని చెప్పినా చేయడానికి నేను సిద్ధంగా ఉంటానని ఆయన తెలిపారు. డివిజన్లో ప్రజల సమస్యలను పరిష్కరించడానికి తనవంతు కృషి చేస్తానని ఆయన అన్ని విధాల ప్రజలకు మేలు చేస్తానని తెలిపారు.

## రైతు సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం : మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి..

- వడ్ల కొనుగోలు సెంటర్ లు ప్రారంభం...





తూప్రాన్ , మనోహరాబాద్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం అని మాజీ ఎమ్మెల్యే ఇన్చార్జ్ తూముకుంట నర్సారెడ్డి అన్నారు. రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రైతులు కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని సిద్దిపేట డిసిసిబి చైర్మన్ గజ్వేల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి అన్నారు. మెదక్ జిల్లా తూప్రాన్ ప్రాథమిక వ్యవసాయ కేంద్రం తూప్రాన్, మనోహరబాద్ మండలాలలో ఫ్యాక్స్ చైర్మన్ బాలకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను ముఖ్యఅతిథిగా నర్సారెడ్డి హాజరై ప్రారంభించారు. తూముకుంట నర్సారెడ్డి మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం 500 బోనస్ క్యాబినెట్లో ప్రకటించడంతో రైతులు ఆనందంగా ఉన్నారని అన్నారు. కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు మంచి మద్దతు ధరకు ధాన్యం అమ్మకాలు చేసుకొని వెంటనే ఖాతాలు డబ్బులు వేస్తుందని తెలిపారు. ఫ్యాక్స్ చైర్మన్ మెట్టు బాలకృష్ణ రెడ్డి మాట్లాడుతూ దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పడి చూసిన కొనుగోలు రైతులు వినియోగించుకోని లబ్ధి పొందాలని కోరారు. వ్యవసాయ కేంద్రం ద్వారా రైతులు రుణాలు కూడా పొందవచ్చని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఐ సుభాష్ గౌడ్, మనోహరాబాద్ మండల అధ్యక్షుడు జూపల్లి మల్లారెడ్డి, ఫ్యాక్స్ డైరెక్టర్ జావిద్ పాష, మామి%శీ%డ్ల కృష్ణ,చింతా రవీందర్ రెడ్డి,పల్లెర్ల రవి, శ్రీనివాస్ గౌడ్, నాగరాజు, శ్రీహరి, బిక్షపతి, రమేష్, వెంకటేష్, సహకార సంఘం మేనేజర్ దినేష్,రేనా రెడ్డి,

## భారీగా పెరిగిన వంటనూనె ధరలు




సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం. భారీగా పెరిగిన వంట నూనెల ధరలను చూస్తే మధ్యతరగతి ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఎందుకనగా వారికి వచ్చే ఆదాయం సంవత్సరానికి ఒకటే సారి కాబట్టి వ్యవసాయదారులు కూలి పని చేసుకునే వారికి కూడా వంటనూనెల భారం పడిందని ప్రజలు పేర్కొంటున్నారు. పండుగకు ముందు వంటనూనెల ధరలు అమాంతం పెరిగాయి గత నెలలో 100గా ఉన్న లీటర్ ఫామ్ అయిల్ ధర 137కి చేరగా, సోయా విన్ 120 నుంచి 148, అలాగే సన్ఫ్లవర్ 120 నుంచి 149, వేరుశనగ నూనె 120 నుంచి 184 మేరగా జరిగాయి. ఈ ఆయిల్ ధరలను చూస్తే దేశీయంగా నూనె గింజల సాగు పెద్దగా లేకపోవడం, దిగుమతి శుంకాల పెంపుతో ధరలు పెరిగినట్లు వ్యాపారాలు చెబుతున్నారు. కొత్త పంట వచ్చేవరకు ధరలు దిగి రావని అంచనాలు వేస్తున్నారు. అప్పటివరకు రైతులకు అందుబాటులో ఉన్నటువంటి నూనెలను అమాంతం పెంచిన ప్రభుత్వం ఏమి చేయాలో అర్థం కాక అస్తవ్యస్తం పడుతున్నారు. ఏది ఏమైనా వ్యవసాయదారులకు దీటుగా కలిసొచ్చే రేటు ఏది కూడా రావడం లేదని వాళ్ళు చెబుతున్నారు. వేగంగా ఉన్నటువంటి పంటను వేస్తే ధరలు తగ్గి దీనవ్యవస్థకు చేరుకుంటున్నారు అలాంటి అప్పుడు అమాంతంగా వంట నూనెలు పెరగడం వల్ల చిరు ఉద్యోగులు చిరు వ్యాపారులు వ్యవసాయదారులు అందరూ ఎవరి నోట విన్న వంట నూనెలు పెరిగాయని రావడం సూచనీయమని వారు తెలిపారు. ప్రభుత్వాలు భరిస్తామని చెప్పి ఏమి భరించకుండా పెంచడమే వారి ముఖ్య లక్షణం అని రైతులు ఇటు కూలీలు అటు చెరువు వ్యాపారులు గందరగోళంలో పడేశాయి. అయినా వంట చేసుకోక తప్పదు నూనె కొనక తప్పదు ఎలాగో అలాగా కాలం గడుపుకోవాలని వారు ఆశిస్తూ జీవనోపాధి కోసం వెల్లదీస్తున్నారు. వంటనూనెలపై స్పందించి తెలంగాణ ప్రభుత్వం భార్య పేరునటువంటి నూనెలను అరికట్టినట్లయితే వారికి ధన్యవాదాలు తెలుపుతామని వారు తెలిపారు.

## ప్రతిష్ఠాపనా కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ ఈటెల రాజేందర్..



కీసర మండలం, వాస్తవ తెలంగాణ న్యూస్/ నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో అర్ధనారీశ్వరి శివాలయం లో విగ్రహా ప్రాణ ప్రతిష్టపనా కార్యక్రమానికి మేడ్చల్ మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ హాజరయ్యారు. మరియు ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రరెడ్డీ,నక్క కిషోర్ గౌడ్, రవీందర్ రెడ్డి, కృష్ణ చారి, కాలనీ ప్రెసిడెంట్, అసోసియేషన్ సభ్యులు పూజలో పాల్గొన్నారు.

## మేడిపల్లి అంబేద్కర్ భవనము లో బిజెపి మండల సమావేశం



రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి రాజు:ఆదివారం రోజు మేడిపల్లి అంబేద్కర్ భవన్లో బిజెపి మండల సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రామగుండం అసెంబ్లీ ప్రవాసి గొట్టెముక్కల సురేష్ రెడ్డి గారు హాజరై పోలింగ్ బూత్ వారిగా సభ్యత్వ నమోదు వివరాలను సమీక్షించడం జరిగింది. బిజెపి జాతీయ అధ్యక్షుడు మొదలుకొని పోలింగ్ బూత్ అధ్యక్షుల వరకు ఐదు అంచల విధానంతో పని చేస్తుందని పోలింగ్ బూత్ లో పార్టీ పటిష్టత గా ఉంటే సర్పంచులు మొదలుకొని పార్లమెంటు సభ్యుల వరకు సునాయాసంగా గెలుచుకుంటామని తెలియజేశారు. ఈ సమావేశంలో పెద్ద జిల్లా సభ్యత్వ కన్వీనర్ క్యాతం వెంకటరమణ, ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసిపేట శివాజీ, మల్కాపూర్ మండల అధ్యక్షుడు మిట్టపల్లి సతీష్, గుండబోయిన భూమయ్య తోట కుమారస్వామి, చిరంజీవి, సిలివేరి అంజి, మనోహర్ , శ్రీకాంత్ , ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

